

# రమణ భాస్కర

ఆధ్యాత్మిక పక్షపత్రిక 5-3-2001 ⑥



## శ్రీ రమణ క్షేత్రం - జిన్నూరు

పశ్చిమ గోదావరి జిల్లా - ఆంధ్రప్రదేశ్. పిన్ : 534 265

## సద్గురు శ్రీనాన్న గారి అనుగ్రహ భాషణములు

| | |
|---|---|
| 7-3-2001, బుధవారం | ఆత్రేయపురం (రావులపాలెం దగ్గర) |
| 8-3-2001, గురువారం | చించినాడ - గీతా మందిరం |
| 9-3-2001 నుండి 15-3-2001 | అరుణాచలం క్యాంప్ |
| 21-3-2001, బుధవారం | యండగండి |
| 25-3-2001, ఆదివారం | కోపల్లె |
| 30-3-2001, శుక్రవారం | జిన్నూరు - శ్రీ రమణ క్షేత్రం |
| 2-4-2001, సోమవారం | పాలకోడేరు రామాలయంలో - శ్రీ రామనవమి |
| 3-4-2001, మంగళవారం | భీమవరం - ఆదర్శ నగర్ |
| 4-4-2001, బుధవారం | చింతపల్లి (దువ్వ - చిలకంపాడు మధ్య) |
| 11-4-2001, బుధవారం | ఐ-భీమవరం |
| 13-4-2001, శుక్రవారం | భీమవరం - సీతారామరాజు కళ్యాణ భవనం |
| 19-4-2001, గురువారం | పాలకొల్లు - పెన్మెత్స సత్యనారాయణ రాజు & సూర్య పద్మావతి క్షత్రియ సంక్షేమ పరిషత్ కళ్యాణ మండపం |

## సద్గురు శ్రీ నాన్నగారిచే జూనియర్ కాలేజీ నూతన భవన శంఖుస్థాపన

లంకలకోడేరు గ్రామమందు అమృత ఎడ్యుకేషన్ ట్రస్ట్ మరియు వశిష్ట ఎడ్యుకేషన్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో నడుస్తున్న సహకార జూనియర్ కాలేజీ నూతన భవన శంఖుస్థాపన ది॥ 17-3-2001 ఉదయం గం॥ 5-57లకు సద్గురు శ్రీ నాన్నగారు చేసెదరు. ఈ కాలేజీ అభివృద్ధికి అకుంఠిత దీక్షతో శ్రమిస్తూ, చుట్టుప్రక్కల గ్రామాలలోని బాలికల విద్యాభివృద్ధికి శ్రీ అల్లూరి శివాజీరాజుగారు (రిటైర్డ్ జియో ఫిజిక్స్ ప్రొఫెసర్, ఆంధ్రా యూనివర్శిటీ) వారు ఈ కాలేజీ కరెస్పాండెంట్ మరియు సెక్రటరీగా ఉంటూ కృషి చేయుచున్నారు.



ఓం నమోభగవతే శ్రీరమణాయ

# రమణ భాస్కర



సంపుటి : 6 సంచిక : 6 పుష్పం : 17-19 05-3-2001


**RAMANA BHASKARA**

**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**

PAGES : 12

**VOL: 6** **ISSUE: 6**

EDITOR
**P. S. RAMA RAJU**

EDITING
**P.H.V. SATYAVATHI (HYMA)**

**SUBSCRIPTION**
YEARLY : **Rs. 140/-**
Each Copy : **Rs. 10/-**

ADDRESS
**RAMANA BHASKARA**
SRI RAMANAKSHETRAM
JINNURU - 534 265
W.G.Dt., A.P.

**PUBLISHER**
P.S.RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
ULLAMPARRU - PALAKOL
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - PALAKOL
☎ 08814 - 22438, 24278


## విద్య

ఆత్మస్వరూపజ్ఞానం లేకపోవటం అవిద్య. అట్టి అవిద్య ఉన్న మనస్సుకు సాంకేతిక విద్య ఒకటే నేర్పటం సమగ్రమైన విద్య కాదు. ఇట్టి విద్యావ్యవస్థ అవిద్యలో వేళ్ళూనికొని ఉంది. అందుచేత ఆవ్యవస్థయొక్క ఫలములు కూడా అవిద్యారూపంలోనే ఉంటాయి. అనగా దాని ఫలితాలు అశాశ్వతంగా ఉంటాయి.

సాంకేతికవిద్య నేర్పడంతోబాటు, అజ్ఞాన జనితమైన మానవ మనస్సు సంస్కరింపబడే ప్రయత్నం చేయాలి. "అబద్దపు నేను" యొక్క కదలిక ఇతరులతో ఉన్న సంబంధం అనే దర్పణంలో మాత్రమే వ్యక్తమౌతుంది కనుక, విద్యార్థి దశనుంచి కూడా ఇతరులతో సంబంధంలో "అబద్దపు నేను" యొక్క కదలికను నిరంతరం ఎఱుకతో గమనించమని విద్యార్థులను ప్రోత్సహించాలి. ఆత్మజ్ఞానులతో వారికి పరిచయము కలిగించాలి.

సంస్కరింపబడిన మనస్సుకు ఏవిద్య నేర్పినప్పటికీ, అది మానవ కళ్యాణానికి ఉపయోగపడుతుంది. సంస్కరింపబడని మనస్సుకు నేర్పిన విద్య, సరైన విధంగా ఉపయోగపడక, మంచికన్నా చెడు ఎక్కువ జరుగుతుంది.

అందుచేత విద్యావ్యవస్థలో సమూలమైన మార్పురావాలి. ఆ వ్యవస్థ యొక్క వేళ్ళు ఆత్మజ్ఞానంలో ఉండాలి. వ్యవస్థయొక్క దృష్టి మనస్సు సంస్కరించటం ముఖ్యంగా తీసుకోవాలి. సాపేక్ష జ్ఞానం (Relative Knowledge) ద్వారా నేర్చిన విద్యల వల్ల అశాశ్వతమైన భౌతిక అవసరాలు తీరతాయి. ఆత్మ విద్య (Absolute Knowledge) వల్ల శాశ్వతమైన ఆనందమయ జీవితం సిద్ధిస్తుంది.

.... ఎడిటర్

## ఈ సంచికలో............

### సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు


05-01-2001 గరగపర్రు .......... 2
29-12-2000 తాడేపల్లి గూడెం .......... 5
10-01-2001 జిన్నూరు .......... 9